క్లుప్తంగా

కొనసాగుతున్న జాతర



సోమలింగేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం చేస్తున్న ఆలయ నిర్వాహకులు

కొందుర్గు: మహా శివరాత్రి సందర్భంగా జిల్లేడ్ చౌదరిగూడ మండలం రావిర్యాల సోమలింగేశ్వర స్వామి దేవాలయంలో జాతర కొనసాగుతుంది. శుక్రవారం ఉపవాస దీక్ష చేసిన భక్తులు శనివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్ష విరమించారు. దేవాలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం శకటోత్సవం నిర్వహించారు. చలివేంద్రంపల్లి రాజు, నీల నర్సింలు, వీరన్న, సుధాకర్ రెడ్డి, శివకుమార్, వేణుగోపాల్ రెడ్డి, రాములు, కేశవర్ధన్ రెడ్డి, జంగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

సీడీపీఓ నాగమణి



విజేతలకు ధ్రువపత్రాలు ప్రదానం చేస్తున్న నాగమణి, సబియా సుల్తానా

షాద్‌నగర్: దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని సీడీపీఓ నాగమణి పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నెహ్రూ యువ కేంద్రం, ఫెమినా మహిళా సేవా మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని మినిస్టేడియంలో మహిళలకు పరుగు పందెం నిర్వహించారు. ఈ పోటీలను సీడీపీఓ నాగమణి, సీనియర్ న్యాయవాది సబియా సుల్తానా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని, సమాజంలో వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. మహిళలు ఒంటింటికి మాత్రమే పరిమితం కావొద్దన్నారు. మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ, క్రీడా రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానంతో పాటు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెమినా మహిళా మండలి నిర్వాహకురాలు అలియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

రామేశ్వరంలో అఖండ భజన



భజనలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: మండల పరిధిలో రామేశ్వరంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం శ్రీరామలింగేశ్వర స్వామి భజన మండలి అధ్యక్షుడు పసులాది హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అఖండ భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు శ్రీరాంరెడ్డి, లక్ష్మమ్మ, నాగేశ్, యాదగిరి, కృష్ణయ్య, రాఘవేందర్‌రెడ్డి, గోవర్ధన్, చంద్రకళ, లక్ష్మి, మల్లేశ్, రమేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంతోనే సత్ఫలితాలు



విజయలక్ష్మిని సన్మానిస్తున్న విద్యార్థినులు

షాద్‌నగర్ రూరల్: విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే సత్ఫలితాలను సాధిస్తారని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాగులపల్లి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో బేరా సొసైటీ, లయన్స్‌క్లబ్, భవానీ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చన్నారు. విద్యను నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ప్రణాళికలను రూపొందించుకొని నిరంతరం సాధనచేస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. బేరా సొసైటీ చైర్మన్, లయన్స్‌క్లబ్ సభ్యుడు డాక్టర్ రెడ్యానాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఫసల్ బీమాతో ధీమా

- పీఎంఎఫ్‌బీవైలో రాష్ట్ర ప్రభుత్వం చేరిక
- ప్రకృతి విపత్తులనుంచి రైతులకు మేలు
- స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకు రుణాలు



ఈసీ వాగులో నీటమునిగిన పంట (ఫైల్)

షాబాద్: జిల్లాలో కొన్నేళ్లుగా రైతులకు ఫసల్ బీమా లేక వరదలతో పంటలు దెబ్బతిని నష్టపోవాల్సి వచ్చేది. పంటలకు ఈ సౌకర్యం లేకపోవడంతో పరిహారం అందక రైతులు ఆర్థికంగా చితికిపోయేవారు. వరదల్లో మునిగిన పంటలు సర్వేలకే పరిమితమయ్యేవి. వాటికి పరిహారం మాత్రం అందేవి కావు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఈ పథకంలో ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం చేరనుండడంతో పంటలు సాగు చేస్తున్న రైతులకు మేలు చేకూరనుంది. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణంలో మార్పుల కారణంగా పంటలకు నష్టాలు వాటిల్లినప్పుడు ప్రభుత్వం నుంచి పరిహారం అందనుంది. నాలుగేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దీన్ని నిలిపివేసింది. నాలుగేళ్లుగా రైతులకు సభ్యత్వం లేనందున నష్టపోతూనే ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ఈ అంశంపై దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో వ్యవసాయ శాఖ, పీఎంఎఫ్‌బీవై సీఈవో, కేంద్ర సంయుక్త కార్యదర్శి రితేశ్‌చౌహాన్‌తో జరిగిన భేటీలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంలో చేరాలని నిర్ణయించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాలుగేళ్లుగా జిల్లాలో ఎడతెరిపి లేని భారీ వర్షాలతో వేల ఎకరాల్లో పంటలు నీటిపాలయ్యాయి. జరిగిన నష్టానికి పరిహారం అందక రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతులు నిలువునా మునుగుతున్నా చిల్లి గవ్వ కూడా సాయం అందడం లేదు. సాగు కోసం చేసిన అప్పులు పెరిగి పెట్టుబడి రాక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలూ ఉన్నాయి.

బ్యాంకు రుణాలతో ప్రీమియం..

ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయినా, పంట కోత, పొలంలో ఉంచిన పంటకు తుపాన్, అకాల వర్షాలతో నష్టాలు, అగ్ని ప్రమాదం, పిడుగుపాటు, గాలివాన, వాతావరణ మార్పులతో తెగుళ్ల వంటి నష్టాలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా పరిహారం చేకూరనుంది. ఏటా బ్యాంకులు రుణాలు ఇచ్చే సమయంలో ఎకరాకు పంట రకాన్ని బట్టి బీమా ప్రీమియం మినహాయించుకుంటాయి. జాతీయ బ్యాంకులు, సహకార ప్రభుత్వానికి బీమా ప్రీమియం చెల్లించవచ్చు. రైతులు చెల్లించిన ప్రీమియం సొమ్ముకు అంతే మొత్తాని ప్రభుత్వం బీమా కంపెనీకి చెల్లిస్తుంది. అతి తక్కువ ప్రీమియం చెల్లించి నష్టపరిహారం పొందేలా రైతులకు భరోసా కల్పించే పథకం ఇది. ఈ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేయనున్నాయి.

- వేసిన పంటలకు మాత్రమే స్కేల్ ఆఫ్‌ఫైనాన్స్ ప్రకారం బ్యాంకు రుణాలు తీసుకోవాలి. ఆ పంట వివరాలు మాత్రమే బ్యాంకులో నమోదు చేయించుకోవాలి.

ఉపయోగాలు...

- ఖరీఫ్, రబీ సీజన్లలో ఈ పథకాన్ని అనుసరించి బీమా ఉన్న పంటలను మాత్రమే సాగు చేసుకోవాలి.
- పంట రుణాలు పొందిన రైతులు బీమా ప్రీమియం నిర్ణీత గడువులోపే సంబంధిత బీమా కంపెనీకి బ్యాంకు ద్వారా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. రుణాలు పొందని రైతులు ప్రీమియంను డీడీ తీసి మండల వ్యవసాయాధికారి ద్వారా సంబంధిత కంపెనీకి పంపాల్సి ఉంటుంది.
- వాతావరణం వల్ల కలిగే దిగుబడి నష్టాలను పంట కోత ఫలితాల ద్వారా వచ్చే దిగుబడి ఆధారంగా నష్టపరిహారం చెల్లిస్తారు.
- రైతులు ప్రతికూల వాతావరణం కారణంగా విత్త లేకపోవడం, నాట్లు వేయలేకపోవడం వల్ల కలిగే ఆర్థిక నష్టాలకు బీమా మొత్తంలో 25శాతం వరకు సత్వరమే పరిహారం చెల్లిస్తారు.
- పంట మధ్యలో నష్టపోయిన పక్షంలో అంచనా వేసిన పరిహారంలో 25శాతం రైతుకు ముందస్తుగా పరిహారం చెల్లించడానికి అవకాశం ఉంటుంది. పంటల కోతల తరువాత పొలంలో ఆరబెట్టిన పంటకు 14 రోజుల వరకు తుపాను, వర్షాలు పంటకు నష్టం జరిగినప్పుడు పరిహారం అంచనా వేసి చెల్లిస్తారు.
- ఖరీఫ్‌లో ఎక్కువగా పత్తి, వరి, మొక్కజొన్న, కంది, పెసర పంటలు నష్టపోవాల్సి వస్తూంది. బీమా పథకం ద్వారా రైతులు పరిహారం పొందొచ్చు.

పెట్టుబడి నీటిపాలవుతుంది..



భారీ వర్షాలతో పంటలు నష్ట పోతున్నాయి. రూ. లక్షల్లో పెట్టిన పెట్టుబడి నీటిపాలవుతుంది. ఈ విషయంలో వ్యవసాయ అధికారులు రావడం సర్వే చేయడం తప్ప పరిహారం అందించడం లేదు. బీమాతోనైన కొంత ఉపయోగం ఉంటుంది.

– బంటు కిష్టయ్య రైతు, లక్ష్మారావుగూడ, షాబాద్

పరిహారం అందడం లేదు..



పంట చేతికి వచ్చే సమయంలో ఎడతెరిపి లేని భారీ వర్షాలు దెబ్బతీస్తున్నాయి. వరదలతో నీట మునిగి ఇసుక మేటలు వేస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం అందడం లేదు. అప్పట్లో బ్యాంకు రుణాలు తీసుకునే సమయంలో బీమా ప్రీమియం తీసుకొనేది. నష్టపరిహారం అందేది.

– ఎండీ ముక్తర్ రైతు, నాగర్‌గూడ, షాబాద్

విరాళం అందజేత

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని దామర్లపల్లి మాజీ సర్పంచ్ బోకుల లింగం పేర్కొన్నారు. శనివారం సాయిరెడ్డిగూడ మల్లన్న స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి రూ.1.5లక్షలు విరాళంగా అంజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో దేవాలయాలు నిర్మించి పూజలు చేస్తే మంచి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి, దేశభక్తి, పితృభక్తి, సంఘభక్తి అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుమార్, శంకరయ్య, దయాకర్‌చారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపీగా 'చల్లానే' గెలిపించాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరేశ్



మాట్లాడుతున్న వీరేశ్

కేశంపేట: మహబూబ్‌నగర్ ఎంపీగా కాంగ్రెస్ ప్రకటించిన చల్లా వంశీచందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు గూడ వీరేష్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో కార్యకర్తలతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, గిరి యాదవ్, యూత్ మండల అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి



కాంగ్రెస్‌లో చేరుతున్న సర్పంచుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల జనార్దన్‌రెడ్డి

పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్

మొయినాబాద్ రూరల్: కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్ అన్నారు. మండల పరిధిలోని కనకమామిడి మాజీ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల జనార్దన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి కనకమామిడి సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మలి మానయ్య ఆధ్వర్యంలో షాబాద్ దర్శన్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దర్శన్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని గెలిపించుకోవాలన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుండడంతోనే ఇతర పార్టీల నాయకులు రాష్ట్ర అభివృద్ధికోసం పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది మేధావులు, నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాణయ్య, ఎంపీటీసీ పట్నం రాంరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, వంశీధర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, రాములుతదితరులు పాల్గొన్నారు.

నందిగామలో..



మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింహా యాదవ్

నందిగామ: కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలని మండల అధ్యక్షుడు జంగ నర్సింహా యాదవ్ అన్నారు. నందిగామలో శనివారం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగ నర్సింహా యాదవ్ మాట్లాడుతూ..ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రకటించిన వంశీచంద్ రెడ్డి, జీవన్ రెడ్డిలను గెలిపించుకోవాలని సూచించారు. ఇప్పటి నుంచే ప్రతి కార్యకర్త, ప్రతి గ్రామ కమిటీ అధ్యక్షుడు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లి కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, నందిగామ పీఏసీఎస్ చైర్మన్ తోట రాజ్ గోపాల్, తుమ్మల నర్సింహా, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, శ్రీకాంత్ గౌడ్, చించేటి కృష్ణ, అంతయ్య పాల్గొన్నారు.

షాబాద్: వచ్చే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని జిల్లా సీనియర్ నాయకుడు జాకీర్‌షరీఫ్ పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

15న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సదస్సు

చేవెళ్ల: ఈ నెల 15న చేవెళ్లలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంఎస్పీ జాతీయ నాయకుడు మదిలేటి మాదిగ అన్నారు. మండల కేంద్రంలో శనివారం జిల్లా అధ్యక్షుడు క్యాసారం శంకర్‌రావు మాదిగ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి ముఖ్య అతిథిగా మంద క్రిష్ణమాదిగ హాజరువుతారని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్‌కుమార్, మండల కన్వీనర్ యు. ప్రవీస్, తదితరులు పాల్గొన్నారు.

ధరణి సమస్యల పరిష్కారానికి కృషి



మొయినాబాద్: దరఖాస్తులు పరిశీలిస్తున్న తహసీల్దార్ గౌతమ్‌కుమార్

శంకర్‌పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన ధరణి స్పెషల్ డ్రైవ్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తామని శంకర్‌పల్లి తహసీల్దార్ సురేందర్ పేర్కొన్నారు. మొత్తం 3వేల వరకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అందులో 300వరకు పరిష్కరించారని తెలిపారు.

కొత్తూరులో..

కొత్తూరు: ధరణిలో నెలకొన్న సమస్యల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన దరఖాస్తుల స్వీకరణ శనివారంతో ముగిసింది. కొత్తూరు మండలంలో 511 చేయగా రెవెన్యూ అధికారులు 120 పరిష్కరించారు. మిగిలిన వాటికి మరికొంత సమయం పట్టనున్నట్లు తహసీల్దార్‌రవీందర్‌రెడ్డి తెలిపారు.

షాబాద్‌లో..

షాబాద్: పెండింగ్‌లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించిందని తహసీల్దార్ ఎండీ అన్వర్ పేర్కొన్నారు. మొత్తం దరఖాస్తులు 1,580 ఉండగ అందులో 580 పరిష్కరించినట్లు తెలిపారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: సుమారు 25 శాతం మాత్రమే రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఈ నెల 1 నుంచి 9 వరకు రెవెన్యూ అధికారులు గ్రామాల్లోకి వెళ్లి పరిశీలించారు. మొత్తం 2,246 దరఖాస్తులుండగా అందులో 571 పరిశీలించారు. తహసీల్దార్ గౌతమ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ వినోద్, ఆర్ఐలు చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత



నందిగామ: శివలింగానికి పూజలు చేస్తున్న శివ శంకర్ గౌడ్, గ్రామస్తులు

షాద్‌నగర్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కిషన్‌నగర్ గ్రామ శివారులోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివపార్వతుల కల్యాణం చేశారు. ఆలయ అర్చకులు సంగయ్య, దేవాలయ కమిటీ సభ్యులు సజ్జల కాశీనాథ్, భువనేశ్వర్, అగ్గనూరు బసవేశ్వర్, జ్ఞానేశ్వర్, ముక్తా శ్రీశైలం, జగదేవ్, బస్వరాజు, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల: ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పామెన భీం భరత్ పేర్కొన్నారు. శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా దాతలు కుంచం పెంటయ్య, అతని కుమారులు శివకుమార్, శ్రావణ్‌కుమార్, నరేశ్‌లు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటేశ్‌స్వామి, ఆగిరెడ్డి, డీవీఆర్, గోనే ప్రతాప్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. కుంచం శివకుమార్, శ్రావణ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు..

విజయ్‌బోర్‌వెల్స్ యజమాని విజయ్‌కుమార్ చలివేంద్రం ఏర్పాటు చేశాడు. దీన్ని పూజారి శ్రీపాదుతో ప్రారంభించారు.

షాబాద్: మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైనా సాయిరెడ్డిగూడ గ్రామంలో మల్లన్న, కేతమ్మల కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది. మాజీ సర్పంచ్‌లు లింగం, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సాయిరెడ్డిగూడలో..

భగవంతుడు శివపరమాత్ముడు భూమిపై అవతరించి స్వర్గాన్ని స్థాపించాడని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సాయిరెడ్డిగూడలో మహాశివరాత్రి పురస్కరించుకొని మల్లన్న కేతమ్మ కల్యాణం వేదపండితులు మంత్రోచ్చరణాల మధ్య నిర్వహించారు. అనంతరం ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

నందిగామలో..

నందిగామ: ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ అన్నారు. నర్సప్పగూడ శివారులోని వెంకటగిరి కొండపై శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వెంకటగిరి కొండపై ప్రతీ ఏటా శివరాత్రి పండగను అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింహా యాదవ్, కాట్న శేఖర్, కాట్న సురేందర్, బంటారం లక్ష్మణ్ గౌడ్, వడ్ల అరవింద్, గోవిందు ఆంజనేయులు, మంగలి మల్లేశ్, నీరటి అశోక్, జంగిలి కుమార్, బంటారం సుదర్శన్ గౌడ్, నీరటి చందన్, కొమ్ము కృష్ణ, దేపల్లి కుమార్ గౌడ్, రవీందర్, కాట్న బాల్‌రాజ్, కాట్న శ్రీనివాస్, చాకలి అశోక్, జంగిలి మల్లేశ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేశంపేటలో..



కేశంపేట: బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న విశాల శ్రావణ్‌రెడ్డి

కేశంపేట: దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. అల్వాల, కొత్తపేటలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బండలాగుడు పోటీలను శనివారం తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి ప్రారభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భక్తితోనే ముక్తి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఎంపీటీసీ సురేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడుచుకోవాలని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి భీం భరత్ పేర్కొన్నారు. సోమేశ్వర దేవాలయంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



షాబాద్: విరాళం అందజేస్తున్న మాజీ సర్పంచ్ లింగం



చేవెళ్ల: అన్నదానం ప్రారంభిస్తున్న భీంభరత్, పెంటయ్య



శంకర్‌పల్లి:శివపార్వతుల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భీంభరత్

సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

వాసవిక్లబ్ రీజియన్ చైర్మన్ బాల రాజేశ్

షాద్‌నగర్ రూరల్: ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని వాసవిక్లబ్ రీజియన్ చైర్మన్ బాల రాజేశ్ పేర్కొన్నారు. శనివారం రామేశ్వరంలో వాసవి, వనితా క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నాదానం చేశారు. ఈ సందర్భంగా బాల రాజేశ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజాభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షుడు గుడిపల్లివెంకటరమణ, వనితాక్లబ్ అధ్యక్షురాలు కొండ రమ, కార్యదర్శులు సురేశ్‌కుమార్, కల్వ పుష్పాంజలి, కోశాధికారులు కల్వ మాణిక్యం, పాపిశెట్టి స్వప్న, డిస్ట్రిక్ గవర్నర్ నర్సింహ్మగుప్తా, సెక్రటరీ వాడకట్టు విజయకుమార్, వెంకటరమణ, శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే టోర్నమెంట్

చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి



వాలీబాల్ పోటీ ప్రారంభిస్తున్న సీఐ లక్ష్మారెడ్డి, ఎస్ఐ ప్రదీప్‌కుమార్

చేవెళ్ల: ప్రతిభను వెలికి తీసేందుకే టోర్నమెంట్‌లు దోహదపడుతాయని సీఐ లక్ష్మారెడ్డి, ఎస్ఐ ప్రదీప్ కుమార్‌లు పేర్కొన్నారు. దామరగిద్ద గ్రామంలో శనివారం బోడ అనిల్‌కుమార్ స్మారకార్థం జిల్లా స్థాయి, ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధారుడ్యానికి దోహదం చేస్తాయని చెప్పారు. యువత ఖాళీగా ఉండకుండా వారికి నచ్చిన ఏదైన క్రీడాశంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు డి వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి, మాజీ సర్పంచులు ఆర్ మధుసూదన్‌గుప్తా, ఎం వెంకటేశంగుప్తా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చీలం ప్రతాప్‌రెడ్డి, సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు ఎం. రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.